ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

WWW.GAYATHRINEWS.COM

APTEL/26/A3646

# గాయత్రి న్యూస్

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 29-06-2026 సంపుటి : 1 సంచిక :35 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం

**సీషెల్స్ దేశ అత్యున్నత 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు.**

### 2018 ఐక్యరాజ్యసమితి.. 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డుతో సత్కరించింది

ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఆయనకు అవార్డు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి సాధించడంలో ప్రపంచ దేశాలకు నాయకత్వం వహిస్తున్నందుకుగానూ సీషెల్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ సీషెల్స్ దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఈ అవార్డును అత్యంత గౌరవంగా స్వీకరిస్తున్నా. వాతావరణ మార్పులతో సతమతమవుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న అన్ని దేశాల ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నా. అందరూ ఏకమై పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. మన గ్రహాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, అందుకు అన్ని దేశాలూ ముందుకు రావాలి. అప్పుడే అది సాధ్యపడుతుంది" అని మోదీ పేర్కొన్నారు.వాతావరణ పరిరక్షణ అంశంలో ప్రధాని మోదీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఇదే తొలిసారి కాదు. ఆహార భద్రత, వ్యవసాయంలో తీసుకొస్తున్న మార్పులు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన చేసిన కృషికి గానూ మే 2026లో ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) ఆయనకు 'అగ్రికోలా మెడల్'ను బహూకరించింది.



## మళ్లీ యుద్ధం అంచుకు పశ్చిమాసియా.. యూఎస్ స్థావరాలపై ఇరాన్ ఆపరేషన్

**అప్పుడు సైన్యమే పనిపూర్తి చేస్తుంది: ట్రంప్ పోస్ట్**

ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన విషయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ వేదికగా వెల్లడించారు. "వారు మళ్లీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో అమెరికా వైమానిక దళం దాడులు చేసింది. వారు ఎప్పటికీ నేర్చుకోకపోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో విజయవంతంగా ప్రారంభించిన పనిని సైనిక పద్ధతిలో పూర్తి చేయాల్సి రావొచ్చు. అదే జరిగితే.. ఇరాన్ ఉనికే ప్రమాదంలో పడిపోతుంది" అని తీవ్ర హెచ్చరికలు చేశారు.



పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ భయాలు మొదలయ్యాయి. అమెరికా–ఇరాన్ రెండురోజులుగా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు లక్ష్యంగా అమెరికా దాడి చేయగా.. అగ్రరాజ్య సైనిక స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేసింది. కువైట్, బహ్రెయిన్‌లోని స్థావరాలపై నౌక, వైమానిక దళాలు మిస్సైల్, డ్రోన్ ఆపరేషన్ ప్రారంభించాయని ఐఆర్‌జీసీ ఆదివారం తెల్లవారుజామున ప్రకటించింది.

## పశ్చిమ బెంగాల్ స్ఫూర్తితో తెలంగాణలోనూ పోరాడాలి

- "ప్రజాసేవ, పోరాటాల ద్వారానే రాష్ట్రంలో అధికారంలోకి రాగలం. పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ప్రతి కార్యకర్త సంకల్పం తీసుకోవాలి.





## పేదలకు ఉపాధి కల్పిస్తే ఓర్వలేరా జగన్?

- స్మార్ట్ కిచెన్ల ద్వారా మహిళలు, పేదలకు ఉపాధి కల్పిస్తుంటే జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు.
- కడప జిల్లాలో 5 స్మార్ట్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని.. హెడ్ కుక్స్, అసిస్టెంట్ కుక్స్, హెల్పర్లు, డ్రైవర్లకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు.

## పిల్లల ఆలనా పాలనా తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదు

**చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సీఎం క్యాంపు కార్యాలయంలో చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. .**
**అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో సీఎం ఆప్యాయంగా మాట్లాడారు.**



అమరావతి: పిల్లలను ఎత్తుకుని కాసేపు ఆడించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలను తెలుసుకున్నారు. ఉద్యోగం, ఉపాధికి వెళుతున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని తల్లిదండ్రులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల్ని కని, పెంచడం, వారి ఆలనా పాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదన్నారు.



## మత్స్యకార గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం: మంత్రి అనిత



నక్కపల్లి: కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం బోయపాడు, దొండవాక తీరాల్లో రెండు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు మరో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో కలిసి అనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడారు. రెండేళ్ల కాలంలో సుమారు రూ.600 కోట్లతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్పారు.

# అమరావతిపై వైసీపీ వైఖరిని ఖండించిన టీడీపీ నేతలు

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్




అమరావతిపై వైసీపీ అనుసరిస్తున్న వైఖరిని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా కొనసాగుతోందని, దానిపై రాజకీయాలు చేయడం సరికాదని పేర్కొన్నారు.జూలై 1న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శ్రీకాళహస్తి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నాయకులు చర్చించారు.సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, అమరావతి అంశంలో వైసీపీ చేస్తున్న విమర్శలను ప్రజలు విశ్వసించడం లేదని పేర్కొన్నారు. అమరావతి రైతులు తమ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారని, వారి పోరాటానికి ప్రజల మద్దతు ఉందని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు డా. జి. దశరథాచారి, ఎం. సుబ్బయ్య, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్ రావు, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గాదిపాకుల గోపీనాథ్, క్లస్టర్ ఇన్‌చార్జి పేట బాలాజీ రెడ్డి, ఢిల్లీ బాబు, కుమార్, ఎం.ఎస్. రెడ్డి, రామ్మూర్తి, బాబునాయుడు, రాకేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

**– మాసారపు సుబ్బయ్య**

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్‌పేట 8వ వార్డులో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య సందర్శించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ, దేశం పోలియో రహితంగా గుర్తింపు పొందినప్పటికీ ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పిల్లల ఆరోగ్య రక్షణకు 'రెండు చుక్కలు' ఎంతో కీలకమని పేర్కొంటూ, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తల్లిదండ్రులందరూ సమీపంలోని పోలియో కేంద్రాలకు తమ చిన్నారులను తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# పిల్లల బంగారు భవిష్యత్తుకు పల్స్ పోలియో చుక్కలు అవసరం

**– మునికృష్ణారెడ్డి**



శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్

పోలియో మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించి, పిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని 34వ వార్డు మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సుమారు 120 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు.

పోలియో చుక్కలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించి, పోలియో వైరస్ వల్ల వచ్చే పక్షవాతం, శాశ్వత అంగవైకల్యాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పవిత్రతకు భంగం

**– గుడిలో "కేక్ కటింగ్ "పై ధార్మికశాఖ జిల్లా కో కన్వీనర్ ఆగ్రహం**

**– ఆగమశాస్త్రానికి విరుద్ధమని ప్రకటించిన వాడపల్లి లక్ష్మాణాచార్యులు**



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

గోకుల తిరుమల పారిజాతగిరి ఆలయ పవిత్రతను భంగపరిచిన సినీ బృందంపై ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు ఆగ్రహించారు. జంగారెడ్డిగూడెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మండపంలో సినీ బృందం కేక్ కట్ చేయడాన్ని ఖండించారు.ధ్వజం సినిమా డైరెక్టర్ ప్రసాద్ రాజు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న అన్ని పేపర్లలోనూ షూటింగ్ సంబంధించిన వార్తను చూసి తక్షణమే స్పందిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో లక్ష్మణా చార్యులు మాట్లాడుతూ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారమైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల జరిగిన ఘటనను బీజేపీ ధార్మిక సెల్ నాయకులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని తెలిపారు. ఆలయంలో సినిమా షూటింగ్‌ల పేరుతో పవిత్రమైన స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి, ఆ వెంటనే హిందూ సంప్రదాయాలకు, ఆగమ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా ఆలయ ప్రాంగణంలో ఒక నటి పుట్టినరోజు వేడుకలు జరపడం, కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం అత్యంత శోచనీయమన్నారు.హైందవ ధర్మ నిలయాలైన దేవాలయాలను కేవలం వినోద కేంద్రాలుగానో, లౌకిక వేడుకలకు వేదికలుగానో మార్చాలని చూడటం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని విమర్శించారు.సనాతన ధర్మం ప్రకారం, ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఆలయ ప్రాంగణంలో ఇలాంటి పాశ్చాత్య సంస్కృతి వేడుకలకు తావులేదన్నారు. దేవుని సన్నిధిలో పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని,ఈ అపచారానికి కారణమైన సినిమా దర్శకుడు ప్రసాద్ రాజు తక్షణమే ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వరస్వామి భక్తులకు, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఇలాంటి లౌకిక సంబరాలకు, కేక్ కటింగ్స్ వంటి పాశ్చాత్య సంస్కృతి చర్యలకు అనుమతించిన ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు భక్తులకు సమాధానం చెప్పాలని కోరారు.ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ దోషానికి గాను తక్షణమే శాస్త్రోక్తంగా సంప్రోక్షణ (శుద్ధి పుణ్యాహవాచనం) కార్యక్రమాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.సినిమా షూటింగుల ముసుగులో హిందూ దేవాలయాల పవిత్రతతో ఆడుకుంటే బీజేపీ ధార్మిక సెల్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖను డిమాండ్ చేశారు.

# ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ నూరుశాతం పూర్తి చేయాలి

**– ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

**– ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓ లు మాత్రమే పంపిణీ చేయాలి**

**– సర్వే లో రాజకీయ ప్రతినిధులను భాగస్వాములు చేయవద్దు**

**– పెదవేగిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 పై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**





గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను నూరుశాతం పంపిణీని వెంటనే పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎన్యూమరేషన్ సిబ్బందిని ఆదేశించారు. పెదవేగి మండలం పెదవేగి గ్రామంలో శనివారం బి ఎల్ ఓ లు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు 15,79,042 (96.04%) ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణి చేయడం జరిగిందని వీటిలో 3 లక్షల 30 వేల 537 ( 20 %) ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ చేశామన్నారు. పెదవేగి మండలంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 95.42% మాత్రమే చేసారని, ఈరోజు సాయంత్రానికి నూరుశాతం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ జూలై-14, 2026వరకు కొనసాగుతుందని, ఈనెల 15వ తేదీ నుండి ప్రతి బూత్ లెవెల్ అధికారి , తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు అందజేసి, వారు పూర్తిచేసిన గణన ఫారాలను డిజిటైజేషన్ చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అదేసమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ఉండడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేయడం, డూప్లికేట్ పేర్లను తొలగించడం, మరియు కొత్తగా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా బిఎల్ఓ లు విధులు నిర్వర్తించాలని, ఎన్యూమరేషన్ ఫారాలను రాజకీయపార్టీల ప్రతినిధులు ఎవరికీ అప్పగించకుండా బిఎల్ఓ లే ప్రతీ ఇంటికి వెళ్లి అందించి, పూర్తిచేసిన తరవాత తిరిగి తీసుకుని, డిజిటైజేషన్ చేయాలన్నారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. పెదవేగి మండలంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియలో వెనుకబడి నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయని సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు ప్రతిపాదనలు పంపాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ సిహెచ్. హేమ ప్రసాద్, ఎంపిడిఓ ఎం. నాగేంద్ర కుమార్, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత శంఖారావాన్ని జయప్రదం చేయండి

**– జడ శ్రావణ్ కుమార్ పిలుపు**



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఏలూరులో జరుగనున్న దళిత శంఖారావాన్ని జయప్రదం చేయండని జడ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో జడ శ్రావణకుమార్ మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛ ఎంతో ప్రాముఖ్యమైనదని,ప్రాథమిక హక్కు లకు భంగం కలిగించవొద్దని, అన్ని ఛానల్ వారు ఒకే సారి వారి గళం విప్పుతారని తెలిపారు.

### ఆర్టికల్ 25ప్రకారం .....

ఒక మతాన్ని పాటించే హక్కు, ఒక మతాన్ని ప్రచారం చేసే హక్కు ప్రతీ పౌరుడికి ఉందని,రెండు సంవత్సరాలనుండి ఒక రాజ్యాంగ పదవిలో ఉండి రఘురామకృష్ణంరాజు అనుచిత వాక్యలు చెయ్యడం సరి కాదని,భీమవరం లో అన్ని చర్చి లు పడగొట్టడానికి పూనుకున్నార ఆరోపించారు.జడ శ్రవణ్ కుమార్ అనే నేను ఒక లాయరుగా.రఘు రామ కృష్ణం రాజు ను సూటిగా ప్రశ్నిస్తున్నానని,కు నెలకు ఇరవై లక్షలు రూపాయలు గవర్నమెంట్ ఖర్చు పెడుతుందని,అదంతా రాష్ట్ర ప్రజల సొమ్మని గుర్తుంచుకోవాలన్నారు.రెండు చక్కల దేవుడు అని విమర్శించిన నీకు త్వరలో రాజకీయ సమాధి కట్టబోతున్నామని హెచ్చరించారు.ఆదివారం నాడు 33డిమాండ్స్ తో లక్షలాది మందితో మీటింగ్ చేస్తున్నామని,మీరు క్షమాపణలు చెప్పకపోతే ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకెళతామని,ప్రజాస్వామ్యం బ్రతకాలి జర్నలిస్ట్ లు హక్కులు కాపాడుకోవాలన్నారు.మత చిచ్చులో పెరిగిన పాకిస్తాన్ ప్రస్తుతం తినడానికి తిండి లేకుండా పోయిందని,ఆర్ ఎస్ ఎస్ ముసుగులో క్రైస్తవులు మీద దాడులు జరుగుతున్నాయని,యన్ డి ఏ కూటమిని కూడా నేను అడుగుతున్నానన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులు కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉందని,రఘు రామకృష్ణం రాజు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటే వైసీపీ పార్టీ కనీసం ఖండించలేదన్నారు.రేపు ఏలూరు లో జరిగే దళిత క్రైస్తవ సమర శంఖారావం సభకు భారీగా ప్రజలు తరలి వచ్చి సంఘీభావం తెలియజేయాలనీ కోరారు. ఈ సమావేశంలో చాగంటి సంజీవ్ ఐఆర్ఎస్, నేతల రమేష్ బాబు, మెండెం సంతోష్ కుమార్, పల్లెం ప్రసాద్, జక్కుల బెనర్జీ, గొల్ల నరేష్, పెరికే వరప్రసాద్, పర్సా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఊరందూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశం పోలియో రహితంగా గుర్తింపు పొందినప్పటికీ ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తల్లిదండ్రులందరూ తమ 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పిల్లల ఆరోగ్య రక్షణకు 'రెండు చుక్కలు' ఎంతో అవసరమని తెలిపారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**– ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి:**
**– ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**



గాయత్రి న్యూస్:
దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్య భద్రతపైనే ఆధారపడి ఉందని, ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం చీరాల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. దేశం నుంచి పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రతి విడతలోనూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో మళ్లీ చుక్కలు వేయించడం వల్ల రోగనిరోధక శక్తి మరింత బలపడుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు సైతం కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చీరాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని సూచించారు. ఎండ, వానలను లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్లి సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ప్రయాణాల్లో ఉన్న తల్లిదండ్రులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మొబైల్ పోలియో కేంద్రాలను వినియోగించుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సుబ్బయ్య వినతి

శ్రీ కాళహస్తి, జూన్ 27, గాయత్రి న్యూస్: రిపోర్టర్ : మునిరత్నం



తిరుపతి జిల్లాలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు మాసారపు సుబ్బయ్య తిరుపతి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోని గిరిజనులకు ఉన్నత విద్య, వైద్యం అందించడంతో పాటు గిరిజన గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గిరిజన కాలనీలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సుబ్బయ్య వివరించారు.

# ప్రజల కంటి ఆరోగ్యానికి అండగా ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్

**– కుదపలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**

గాయత్రి న్యూస్:
ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కంటి చూపు ప్రతి మనిషికి దేవుడిచ్చిన అమూల్యమైన వరమని, చిన్న నిర్లక్ష్యం కూడా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుని కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శిబిరంలో నిపుణులైన వైద్యులు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు. శుక్లం (క్యాటరాక్ట్) సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాలరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షురాలు గూడవల్లి లక్ష్మీ, ఉయ్యూరు సుబ్బారెడ్డి, చాట్ల





చందా, పాటిబండ్ల సత్యంబాబు, బలగాని కొండలు, ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు కొవ్వూరు వెంకటకృష్ణ, కొండపల్లి రాము, పిడపర్తి మోహన్‌రెడ్డి, షేక్ షఫీ, చంద్రం, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య రక్షణే పరమావధి

**– దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



విజయరాయి పిహెచ్‌సిలో ఆదివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నిండైన జీవితానికి రెండు చుక్కలు' నినాదంతో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చిన్నారుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భావి భారత పౌరులైన చిన్నారుల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలో ప్రతి బిడ్డకూ సురక్షితమైన భవిష్యత్తును అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "నిండైన జీవితానికి రెండే పోలియో చుక్కలు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక కూటమి నాయకులు మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలను అందించి ఘన స్వాగతం పలికారు. పోలియో రహిత దెందులూరు మన లక్ష్యం – ఎమ్మెల్యే శ్రీ చింతమనేని: అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల, సంరక్షకుల కనీస బాధ్యత అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క బిడ్డ కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయించామన్నారు. వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి పల్లెకూ ఈ సేవలను చేరవేస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, ఎంపిడిఓ నాగేంద్ర, వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మల్లికార్జున్ సహా పలువురు కూటమి నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు..

# చొప్పెల్లలో సందడి చేసిన ఎడ్లపట్టు పోటీలు...

**– సుంకరవారి ఎడ్లకు ప్రథమ బహుమతి...**

గాయత్రి న్యూస్:
ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర తీర్థ మహోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎడ్లపట్టు పరుగు పోటీలు ఉత్సాహంగా సాగాయి. గ్రామ వార్షిక జాతరలో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి రైతులు, ఎడ్ల యజమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు ప్రజలు కూడా పెద్దఎత్తున హాజరై సందడి చేశారు. పోటీల్లో చొప్పెల్లకు చెందిన సుంకర వెంకట సాయినాథ్ ఎడ్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాయి. తోకలంకకు చెందిన గెడ్డం ప్రసాద్ ఎడ్లు ద్వితీయ బహుమతిని, సీతానగరం మండలం వంగలపూడికి చెందిన చంద్రాల శ్రీనివాస్ ఎడ్లు తృతీయ బహుమతిని సాధించాయి. విజేతలకు నగదు బహుమతులు,



జ్ఞాపికలను నిర్వాహకులు ఘనంగా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన గ్రామస్తులకు, ప్రత్యేక సహకారం అందించిన సలాది నాగేశ్వరరావు, మెర్ల గోపాలస్వామి, సఖుమల్ల రాముడు, తోరాటి లక్ష్మణరావు, సూరపురెడ్డి సత్య, తోరాటి



రాంబాబు, తోరాటి వెంకన్న, బల్ల హరికృష్ణ, సఖుమల్ల ఏసు, మద్ది సతీష్, ఆకుల రెడ్డయ్య, నాగిరెడ్డి స్వామి, సుంకర సోమేశ్వరరావు, సుంకర శ్రీరాములు, నల్ల వీర వెంకట సత్యనారాయణ, జాంపోలు వెంకట్రావులకు ఆలయ కమిటీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ఎడ్లపట్టు ప్రదర్శన కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు భద్రతా ఏర్పాట్లు చేసి సహకరించిన ఆలమూరు పోలీసు సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీకాళహస్తిలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్




నెల్లూరు జిల్లా కావలిలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను శ్రీకాళహస్తిలో నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు విజయశంకర్ రెడ్డి, చైర్మన్ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి బాలాజీ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ వెంకటస్వామి మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవసరమైన సౌకర్యాలు, పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో క్రాంతికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రోసూరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

గాయత్రి న్యూస్:
క్రోసూరు మండలం లో 21 పల్స్ పోలియో బూత్ ల ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్య అధికారులు అనిల్ కుమార్, రవికుమార్, మేరీ శ్రీ కళ, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు. మండలం మొత్తం రెండు మొబైల్ వాహనాల ద్వారా హై రిస్క్ ప్రాంతాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వారు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిన పిల్లలకు సోమవారం, మంగళవారం ఇంటింటి సందర్శనల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరూ ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు, ఫార్మసిస్ట్ ఫాతిమా, మగ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమ రాజ్ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు



# పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత!

**– పల్స్ పోలియో కార్యక్రమంలో**
**– పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ పాల్గొన్నారు.**



గాయత్రి న్యూస్:
ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన 'పల్స్ పోలియో' కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ."ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి. భవిష్యత్తు తరాలను ఆరోగ్యంగా ఉంచడం, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐరాల మండల టీడీపీ అధ్యక్షులు హరిబాబు నాయుడు, సీనియర్ నాయకులు గిరిబాబునాయుడు, స్థానిక వైద్యాధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మండల టీడీపీ అధ్యక్షుడుఎన్. పి.ధరణి నాయుడు



గాయత్రి న్యూస్:
బంగారుపాళ్యం మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎన్. పి.ధరణి నాయుడు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యం కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్,క్లస్టర్ ఇంచార్జీ రాధాకృష్ణ, కమల్నాద్ రెడ్డి, డాక్టర్ లోహిత్ చంగ్రాయ్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెక్కా వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గాయత్రి న్యూస్:
గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు చెక్క మరియమ్మ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ. నవ వధీవరులు లక్ష్మీ శ్రీ పవన్ కుమార్ లకు ఎమ్మెల్యే తన ఆశీర్వాదాలు అందించారు. జగ్గంపేట నియోజవర్గ మహిళా శక్తి టీం లో మరియమ్మ సభ్యురాలు కావడంతో ప్రత్యేకించి ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు,జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, నియోజవర్గ టిడిపి యువ నాయకులు సుబ్బారావు,సుమన్,కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు దిండి రాజు, మండల దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగారియ్య, పోతాబత్తుల శ్రీను,,దిండి వెంకటేశ్వరావు,బలస సునీల్,మహిళా శక్తి సభ్యులు గెద్దాడ సత్యవేణి,పోలినాటి ధర్మానంద కుమారి,గొల్లవిల్లి శ్రీదేవి,రాపాక లక్ష్మి,గుమ్మల్ల ఆనంత లక్ష్మీ, సుజాత,,సత్యవతి,దిండి సూరిబాబు,కొండబాబు,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును చేదించిన పోలీసులు..

గాయత్రి న్యూస్:
గుంటూరు జిల్లా,మహిళా హత్య కేసును మంగళగిరి రూరల్ ,దుగ్గిరాల పోలీసులు చేదించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వకూల్ జిందాల్ మీడియాకు వెల్లడించారు. ఈనెల దుగ్గిరాలపాత లాకుల వద్ద గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమయింది. మహిళా మెడపై గాయాలు ఉండటంతో హత్య నేరం కింద దుగ్గిరాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు మహిళ యొక్క వివరాలు కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. దర్యాప్తులో మృతురాలు తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజుల మన్యం ప్రాంతానికి చెందిన మీనాటి మేనకాగా పోలీసులు గుర్తించారు. దర్యాప్తు వేగవంతం చేసిన మంగళగిరి ,దుగ్గిరాల పోలీసులు మృతురాలికి వేళ్ళబాడు గ్రామానికి చెందిన వల్లభాపురం చిరంజీవి అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. చిరంజీవికి ఈ మధ్యకాలంలో వేరే మహిళతో వివాహం జరిగిందని వెల్లడించారు. విషయం తెలిసిన మేనక చిరంజీవితో పలుమార్లు గొడవపడి పెద్దల సమక్షంలో ఐదు లక్షల రూపాయలు మూడు విడతల్లో నష్టపరిహారం చెల్లించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. మే 29వ





తారీఖున విడత డబ్బులు తీసుకొని మేనక గుంటూరు వచ్చింది. గుంటూరు వచ్చిన రోజు మేనకాకు చిరంజీవికి మధ్య గొడవ జరగడంతో పథకం ప్రకారం చిరంజీవి మేనకను దుగ్గిరాల లాకుల వద్దకు తీసుకెళ్లి గొంతు నుమిలి హత్య చేశాడు. నిందితుడు చిరంజీవిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. చిరంజీవిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. నిందితుడిని చకచక్యంగా పట్టుకున్న మంగళగిరి రూరల్, దుగ్గిరాల పోలీసులను ఎస్పీ అభినందించారు. కేసు చేధించిన మంగళగిరి రూరల్.దుగ్గిరాల పోలీసులు..కేసు యొక్క వివరాలు వెల్లడించిన గుంటూరు జిల్లా,ఎస్పీ వకుల్ జిందాల్..దుగ్గిరాల పాత లాకుల వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమయింది..మహిళ మెడపై గాయాలు ఉండటంతో హత్యా నేరం కింద కేసు నమోదు చేసాం..మహిళ యొక్క వివరాలు కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశాం..దర్యాప్తులో మృతురాలు తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజుల మాండ్యం ప్రాంతానికి చెందిన మీనాటి మేనకగా గుర్తించాం..మృతురాలికి వెళ్ళబాడు గ్రామానికి చెందిన వల్లభాపురం చిరంజీవి అనే వ్యక్తితో రిలేషన్ లో ఉంది..చిరంజీవికి ఈ మధ్యకాలంలో వేరే మహిళతో వివాహం జరిగింది..ఈ విషయం తెలిసిన మేనక చిరంజీవితో పలుమార్లు గొడవ పడగా పెద్దలు సమక్షంలో 5 లక్షల రూపాయలు మూడు విడతల్లో నష్ట పరిహారం చెల్లించాలని చిరంజీవికి చెప్పారు..మే 29వ తారీకు మొదటి విడత డబ్బులు తీసుకొనుటకు మేనక గుంటూరు వచ్చింది..గుంటూరు వచ్చిన రోజు మేనక కు మరియు చిరంజీవికి గొడవ జరగడంతో చిరంజీవి పథకం ప్రకారం లాకుల వద్దకు తీసుకువెళ్లి మేనక గొంతు నులిమి హతమార్చాడు..దర్యాప్తులో చిరంజీవి హత్య చేసినట్టుగా అంగీకరించడంతో అతన్ని రిమాండ్ కి తరలిస్తున్నాం...

# పల్లెల్లో అప్రకటిత కరెంటు కోతలు

**– ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు, చిన్నారులు!**

గాయత్రి న్యూస్:
తిరుపతి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి కరెంటు నిలిపివేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వేళ చీకట్లు.. నిద్రలేని రాత్రులు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు మండలాల్లో గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. రాత్రి 10:15 గంటలకు పోతున్న కరెంటు, మళ్లీ తెల్లవారుజామున 1:00 గంట దాటిన తర్వాతే వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర ఇబ్బందుల్లో జనం: ఈ తీవ్రమైన వేసవి ఉక్కపోతకు చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిద్రలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ?విద్యార్థుల ఇబ్బందులు: రాత్రి వేళల్లో చదువుకోవడానికి కనీసం లైట్లు కూడా లేకపోవడంతో విద్యార్థుల చదువులు కుంటుపడుతున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం: "అంతా మా ఇష్టం.. వస్తే ఇస్తాం!" అన్నట్లుగా విద్యుత్ శాఖ కింది స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారని, కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఫోన్లు స్విచ్ఛాఫ్.. పట్టించుకోని అధికారులు అత్యవసర సమయాల్లో 24/7 అందుబాటులో ఉండాల్సిన విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు 'నాట్ రీచబుల్' లేదా 'స్విచ్ ఆఫ్' వస్తుండటంతో ప్రజల అసహనం రెట్టింపవుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను చెప్పుకుందామన్నా కనీసం సమాధానం చెప్పే నాథుడే కరువయ్యారని స్థానికులు



వాపోతున్నారు. ప్రజల డిమాండ్: "గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలి. ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు కోతలను వెంటనే నివారించాలి. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి."

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**– 96.06 శాతం పల్స్ ఫోలియో**

గాయత్రి న్యూస్:
నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివారం చేపట్టిన పల్స్ ఫోలియో కార్యక్రమం మండలంలో 96.06 శాతం పూర్తయ్యింది. ఆయా పంచాయతీ కార్యాలయాలు, ఆరోగ్య ఉప కేంద్రాల వద్ద నిర్వహించిన ఈపల్స్ ఫోలియో శిబిరాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీల పరిధిలో 0 నుంచి ఐదు ఏళ్ల లోపు 6071 మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. అందులో భాగంగా పెదపళ్ల



పరిధిలో 2747 చొప్పెల్ల పరిధిలో 3324 మంది ఉన్నారు. ఇప్పటి వరకు సాయంకాలం ఐదు గంటలు ముగిసే నాటికి 5832 మందికి పోలియో చుక్కలను అందించారు. దీంతో మండలంలో రికార్డు స్థాయిలో పల్స్ పోలియో పూర్తయ్యింది. మండలంలో ఏర్పాటు చేసిన మూడు రూట్లలో 41 కేంద్రాలు, రెండు మొబైల్ వాహనాలు ద్వారా 164 మంది సిబ్బంది తమ సేవలను అందజేశారు. పీహెచ్ సీ అధికారులతో పాటు నలుగురు సూపర్‌వైజర్లు ఫోలియో కేంద్రాలను పర్యవేక్షించినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎం.సుమలత తెలిపారు. అలాగే ఫోలియో చుక్కలను వేయించుకోని చిన్నారులకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి వెళ్లి ఫోలియో చుక్కలను అందించనున్నామన్నారు.. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతి చిన్నారికి ఫోలియో చుక్కలు అందించాలనే లక్ష్యాన్ని దాదాపు చేరుకున్నామన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎన్,లక్ష్మీ స్నేహలత , డి,సాయికిషోర్, ఎం.సుదీప్తి, బి.అనంత రామకృష్ణ తోపాటు సీహెచ్‌ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతికుమార్, హెచ్‌ఈఓ బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఆర్ బాలామణి పాల్గొన్నారు.

# 0-5 చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి-ఎంపీపీ తోట రవి, తోట గాంధీ

గాయత్రి న్యూస్:
కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో అవగాహన ఎంతో ముఖ్యమని,ఆరోగ్య శాఖ చేపడుతున్న



కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరవరం టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు,వైద్యాధికారులు,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటరట్లకు కౌన్సిలింగ్

**- చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదు**
**- నార్త్ జోన్ డిఎస్పీ జీవన్ హెచ్చరిక**





గాయత్రి న్యూస్:
తూర్పు గోదావరి జిల్లా ఎస్ పి నరసింహ కిషోర్ వారి ఆదేశాల మేరకు నార్త్ జోన్ డీఎస్పీ కుమారి జీవన మరియు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఎస్.వి.వి.ఎస్. మూర్తి ఆధ్వర్యంలో కోరుకొండలో ఆదివారం రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. కోరుకొండ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వారి ప్రవర్తన తీరుపై ఉన్నతాధికారులు సుదీర్ఘంగా సమీక్షించారు.?ఈ సందర్భంగా నార్త్ జోన్ డీఎస్పీ జీవన మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లను, నేరపూరిత ఆలోచనలను వీడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని పిలుపునిచ్చారు. చట్టవ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ, కష్టపడి పని చేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆమె హితవు పలికారు. ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.అనంతరం కోరుకొండ సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, ప్రతి ఒక్కరి కదలికలను గమనిస్తున్నామని తెలిపారు. ఎవరైనా పాత పద్ధతులు మార్చుకోకుండా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ తప్పుడు నడవడికతో ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని తీవ్రంగా హెచ్చరించారు.?శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నేరరహిత సమాజ స్థాపనకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఎస్సై సి హెచ్ రమేష్ గోకవరం ఎస్సై వి యన్ వి పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కొమ్ముల కన్నబాబు,వెలుగుల నాని

**- జూన్ 29,30 తేదిల్లో ఇంటి ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తాం**
**- డాక్టర్ గీతా సుధ, కె ఉషశ్రీ**





గాయత్రి న్యూస్:
ప్రత్తిపాడులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.గోకవరపు వీధి రామాలయం,కొత్తపేట రామాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాల్లో 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.గోకవరపు వీధి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో యాళ్ల విశ్వేశ్వరరావు,అంబటి బుజ్జి,మదినే దొరబాబు,స్వామి,రావూరి తాతాజీ,చిలకమర్తి వీరభద్రం,మూరా చంటితో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అదే విధంగా కొత్తపేట రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రత్తిపాడు సీహెచ్‌సీ చైర్మన్ వెలుగుల నాని,గోపిశెట్టి శ్రీను,చెలంకూరి భాను చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా రాచపల్లి పిహెచ్‌సీ వైద్యాధికారులు వై గీతా సుధ,కె ఉషశ్రీ మాట్లాడుతూ జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి 0--5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు.ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోవడంలో మిస్ కాకుండా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో రాచపల్లి పిహెచ్‌సీ సూపర్‌వైజర్లు,వైద్య సిబ్బంది పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న యల్లమిల్లి టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ( యల్ల మిల్లి సీఎం)

గాయత్రి న్యూస్:
కాకినాడ జిల్లా గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమానికి యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (య ల్లమిల్లి సీఎం ) ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ– "పోలియో రహిత సమాజమే మన లక్ష్యం. ప్రతి ఒక్క తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి."– "ఒక్క చిన్నారి కూడా మిస్ కాకూడదు. ఆరోగ్యమైన భవిష్యత్ తరాల కోసం ఇది మనందరి బాధ్యత."– లి"ప్రభుత్వం, ఆరోగ్య సిబ్బంది చేస్తున్న కృషికి ప్రజలందరూ సహకరించాలి. పోలియోపై పూర్తి విజయం సాధించే వరకు ఈ కార్యక్రమాలు కొనసాగాలి.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో పల్స్ పోలియో సూపర్వైజర్ శ్రీదేవి, సిహెచ్ఓ బత్తుల ఉషారాణి, ఏఎన్ఎం సుశీల, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు.



# ఐదు సంవత్సరాలు లోపల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు ఇప్పించండి.

**- గ్రామ సర్పంచ్ వడ్డే మాధవరావు**





గాయత్రి న్యూస్:
ఉచిత పోలియో వ్యాక్సినేషన్ ని అందరూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. మరియు మళ్ళీ తిరిగి రావచ్చు కనుక మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దు. పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండి పోలియోపైన విజయం సాధించడంలో దేశానికి తోడ్పడండి. మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం పమ్మి హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసిన గ్రామ సర్పంచ్ వడ్డే మాధవరావు , యం ఎల్ హెచ్ పి అలకుంట దేవేందర్ మరియు ఆశాల వర్కర్లు, ఏ.ఎన్.ఎం.ఆశాలు ,అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్స్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు..

**- కొత్తపేట మండలానికి చెందిన 77 మందికి రూ.44 లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు...**




గాయత్రి న్యూస్:
నిరంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆదివారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్తపేట మండలానికి చెందిన 77మందికి రూ.44 లక్షల 82 వేల రూపాయల విలువైన చెక్కులను (4 ఎల్వోసీలు) అందజేశారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి చేస్తూ పేదల పక్షంగానే ఉంటుందన్నారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న చంద్రబాబు ఎప్పుడు పేద ప్రజల కోసమే ఆరాటపడతారన్నారు. మిగిలిన మూడు మండలాలకు చెందిన వారికి సోమ,మంగళ, బుధవారాల్లో చెక్కులు అందిస్తామని తెలిపారు.

# రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గాయత్రి న్యూస్:



రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముఖ్యాంశాలు:– శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.– ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరంగా విజయం" అనే నినాదంతో ప్రతి ఐదు ఏళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.– దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.– వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, మాజీ సర్పంచ్ భూసాల విష్ణు, గనిశెట్టి సన్యాసిరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పూజ,మంచాల హేమాద్రి ప్రసాద్, బత్తుల స్వామి,చిదిరి శివ, కిలాని శివాజీ కూటమి నాయకులు, ఆస్పత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# నేడే రైతులు అందరూ పీఠాధిపతి ఏర్పాటు చేసిన సస్య వృద్ధి బీజారోపనోత్సవం కార్యక్రమం లో పాల్గొనండి

గాయత్రి న్యూస్:
29-06-2026 సోమవారం మన పీఠంలో రైతుల సంక్షేమం కొరకు మన పీఠాధిపతి ఏర్పాటు చేసిన సస్యవృద్ధి బీజారోపనోత్సవం కార్యక్రమంలో రైతులు అందరూ అధిక సంఖ్య లో పాల్గొనండి.ఆధ్యాత్మిక వ్యవసాయంలో ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సాధించడానికి,సుస్థిర వ్యవసాయానికి ,అధిక దిగుబడులు సాధించడానికి , సద్గురు దివ్యబీజాలు పొందండి .ఈ పవిత్ర ఏరువాక కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనండి.కార్యక్రమ వివరాలు:-29-06-2026 సోమవారం (ఉదయం టిఫిన్ ఏర్పాట్లు ఉన్నాయి.)ఉ.8.00 - పీఠాధిపతి వారి చే ఏరువాక కార్యక్రమం .9.00- సస్య వృద్ధి బీజారోపనోత్సవం సభ .మ 1.00-2.00- భోజన విరామం .మ 2.00-4.00 - వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి సా.4.00 - సద్గురు దివ్య బీజాలు పంపిణీ,శ్రీ సద్గురువర్యుల దివ్య దర్శనాలు.సా 4.00 గం నుండి టీ ఉ స్నాక్స్ మన స్వామి వారు మన రైతులు అందరి సంక్షేమం కొరకు సంవత్సరంలో ఒక రోజు ఈ ఏరువాక పౌర్ణమి రోజున రైతు సంక్షేమం దేశ సౌభాగ్యం అనే దృక్పథం తో ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రండి.

# పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత!

### – పల్స్ పోలియో కార్యక్రమంలో
### – పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ పాల్గొన్నారు.



గాయత్రి న్యూస్:
ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన 'పల్స్ పోలియో' కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ."ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి. భవిష్యత్తు తరాలను ఆరోగ్యంగా ఉంచడం, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐరాల మండల టీడీపీ అధ్యక్షులు హరిబాబు నాయుడు, సీనియర్ నాయకులు గిరిబాబునాయుడు, స్థానిక వైద్యాధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మండల టీడీపీ అధ్యక్షుడుఎన్. పి.ధరణి నాయుడు



గాయత్రి న్యూస్:
బంగారుపాళ్యం మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎన్. పి.ధరణి నాయుడు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యం కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్,క్లస్టర్ ఇంచార్జీ రాధాకృష్ణ, కమల్నాద్ రెడ్డి, డాక్టర్ లోహిత్ చంగల్రాయ్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెక్కా వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గాయత్రి న్యూస్:
గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు చెక్క మరియమ్మ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ. నవ వధీవరులు లక్ష్మీ శ్రీ పవన్ కుమార్ లకు ఎమ్మెల్యే తన ఆశీర్వాదాలు అందించారు. జగ్గంపేట నియోజవర్గ మహిళా శక్తి టీం లో మరియమ్మ సభ్యురాలు కావడంతో ప్రత్యేకించి ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు,జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, నియోజవర్గ టిడిపి యువ నాయకులు సుబ్బారావు,సుమన్,కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు దిండి రాజు, మండల దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగారియ్య, పోతాబత్తుల శ్రీను,,దిండి వెంకటేశ్వరావు,బలస సునీల్,మహిళా శక్తి సభ్యులు గెద్దాడ సత్యవేణి,పోలినాటి ధర్మానంద కుమారి,గొల్లవిల్లి శ్రీదేవి,రాపాక లక్ష్మి,గుమ్మల్ల ఆనంత లక్ష్మీ, సుజాత,,సత్యవతి,దిండి సూరిబాబు,కొండబాబు,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును చేదించిన పోలీసులు..





గాయత్రి న్యూస్:
గుంటూరు జిల్లా,మహిళా హత్య కేసును మంగళగిరి రూరల్ ,దుగ్గిరాల పోలీసులు చేదించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ మీడియాకు వెల్లడించారు.ఈనెల దుగ్గిరాలపాత లాకుల వద్ద గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమయింది. మహిళా మెడపై గాయాలు ఉండటంతో హత్య నేరం కింద దుగ్గిరాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు మహిళ యొక్క వివరాలు కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. దర్యాప్తులో మృతురాలు తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజుల మన్యం ప్రాంతానికి చెందిన మీనాటి మేనకాగా పోలీసులు గుర్తించారు. దర్యాప్తు వేగవంతం చేసిన మంగళగిరి ,దుగ్గిరాల పోలీసులు మృతురాలికి వేళ్ళబాడు గ్రామానికి చెందిన వల్లభాపురం చిరంజీవి అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. చిరంజీవికి ఈ మధ్యకాలంలో వేరే మహిళతో వివాహం జరిగిందని వెల్లడించారు. విషయం తెలిసిన మేనక చిరంజీవితో పలుమార్లు గొడవపడి పెద్దల సమక్షంలో ఐదు లక్షల రూపాయలు మూడు విడతల్లో నష్టపరిహారం చెల్లించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. మే 29వ తారీఖున విడత డబ్బులు తీసుకొని మేనక గుంటూరు వచ్చింది. గుంటూరు వచ్చిన రోజు మేనకాకు చిరంజీవికి మధ్య గొడవ జరగడంతో పథకం ప్రకారం చిరంజీవి మేనకను దుగ్గిరాల లాకుల వద్దకు తీసుకెళ్లి గొంతు నుమిలి హత్య చేశాడు. నిందితుడు చిరంజీవిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. చిరంజీవిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. నిందితుడిని చకచక్యంగా పట్టుకున్న మంగళగిరి రూరల్, దుగ్గిరాల పోలీసులను ఎస్పీ అభినందించారు.కేసు చేధించిన మంగళగిరి రూరల్.దుగ్గిరాల పోలీసులు..కేసు యొక్క వివరాలు వెల్లడించిన గుంటూరు జిల్లా,ఎస్పీ వకుల్ జిందాల్..దుగ్గిరాల పాత లాకుల వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమయింది..మహిళ మెడపై గాయాలు ఉండటంతో హత్యా నేరం కింద కేసు నమోదు చేసాం..మహిళ యొక్క వివరాలు కోసం లుక్ అవుట్ నోటీసులు జారీ చేశాం..దర్యాప్తులో మృతురాలు తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజుల మాండ్యం ప్రాంతానికి చెందిన మీనాటి మేనకగా గుర్తించాం..మృతురాలికి వెళ్ళబాడు గ్రామానికి చెందిన వల్లభాపురం చిరంజీవి అనే వ్యక్తితో రిలేషన్ లో ఉంది..చిరంజీవికి ఈ మధ్యకాలంలో వేరే మహిళతో వివాహం జరిగింది..ఈ విషయం తెలిసిన మేనక చిరంజీవితో పలుమార్లు గొడవ పడగా పెద్దలు సమక్షంలో 5 లక్షల రూపాయలు మూడు విడతల్లో నష్ట పరిహారం చెల్లించాలని చిరంజీవికి చెప్పారు..మే 29వ తారీకు మొదటి విడత డబ్బులు తీసుకొనుటకు మేనక గుంటూరు వచ్చింది..గుంటూరు వచ్చిన రోజు మేనక కు మరియు చిరంజీవికి గొడవ జరగడంతో చిరంజీవి పథకం ప్రకారం లాకుల వద్దకు తీసుకువెళ్లి మేనక గొంతు నులిమి హతమార్చాడు..దర్యాప్తులో చిరంజీవి హత్య చేసినట్టుగా అంగీకరించడంతో అతన్ని రిమాండ్ కి తరలిస్తున్నాం...

# పల్లెల్లో అప్రకటిత కరెంటు కోతలు

### – ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు, చిన్నారులు!





గాయత్రి న్యూస్:
తిరుపతి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి కరెంటు నిలిపివేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వేళ చీకట్లు.. నిద్రలేని రాత్రులు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు మండలాల్లో గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. రాత్రి 10:15 గంటలకు పోతున్న కరెంటు, మళ్లీ తెల్లవారుజామున 1:00 గంట దాటిన తర్వాతే వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర ఇబ్బందుల్లో జనం: ఈ తీవ్రమైన వేసవి ఉక్కపోతకు చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిద్రలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ?విద్యార్థుల ఇబ్బందులు: రాత్రి వేళల్లో చదువుకోవడానికి కనీసం లైట్లు కూడా లేకపోవడంతో విద్యార్థుల చదువులు కుంటుపడుతున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం: "అంతా మా ఇష్టం.. వస్తే ఇస్తాం!" అన్నట్లుగా విద్యుత్ శాఖ కింది స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నారని, కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఫోన్లు స్విచ్ఛాఫ్.. పట్టించుకోని అధికారులు అత్యవసర సమయాల్లో 24/7 అందుబాటులో ఉండాల్సిన విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు 'నాట్ రీచబుల్' లేదా 'స్విచ్ ఆఫ్' వస్తుండటంతో ప్రజల అసహనం రెట్టింపవుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను చెప్పుకుందామన్నా కనీసం సమాధానం చెప్పే నాథుడే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్రజల డిమాండ్: "గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలి. ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు కోతలను వెంటనే నివారించాలి. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి."

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### – 96.06 శాతం పల్స్ ఫోలియో



గాయత్రి న్యూస్:
నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివారం చేపట్టిన పల్స్ ఫోలియో కార్యక్రమం మండలంలో 96.06 శాతం పూర్తయ్యింది. ఆయా పంచాయతీ కార్యాలయాలు, ఆరోగ్య ఉప కేంద్రాల వద్ద నిర్వహించిన ఈపల్స్ ఫోలియో శిబిరాలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీల పరిధిలో 0 నుంచి ఐదు ఏళ్ల లోపు 6071 మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. అందులో భాగంగా పెదపళ్ల పరిధిలో 2747 చొప్పెల్ల పరిధిలో 3324 మంది ఉన్నారు. ఇప్పటి వరకు సాయంకాలం ఐదు గంటలు ముగిసే నాటికి 5832 మందికి పోలియో చుక్కలను అందించారు. దీంతో మండలంలో రికార్డు స్థాయిలో పల్స్ పోలియో పూర్తయ్యింది. మండలంలో ఏర్పాటు చేసిన మూడు రూట్లలో 41 కేంద్రాలు, రెండు మొబైల్ వాహనాలు ద్వారా 164 మంది సిబ్బంది తమ సేవలను అందజేశారు. పీహెచ్ సీ అధికారులతో పాటు నలుగురు సూపర్‌వైజర్లు ఫోలియో కేంద్రాలను పర్యవేక్షించినట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ ఎం.సుమలత తెలిపారు. అలాగే ఫోలియో చుక్కలను వేయించుకోని చిన్నారులకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి వెళ్లి ఫోలియో చుక్కలను అందించనున్నామన్నారు.. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతి చిన్నారికి ఫోలియో చుక్కలు అందించాలనే లక్ష్యాన్ని దాదాపు చేరుకున్నామన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎన్,లక్ష్మీ స్నేహలత , డి,సాయికిషోర్, ఎం.సుదీప్తి, బి.అనంత రామకృష్ణ తోపాటు సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెచ్ఈఓ బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఆర్ బాలామణి పాల్గొన్నారు.

# 0-5 చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి-ఎంపీపీ తోట రవి, తోట గాంధీ



గాయత్రి న్యూస్:
కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ ప్రారంభించారు.ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు.పోలియో నిర్మూలనలో అవగాహన ఎంతో ముఖ్యమని,ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరవరం టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు,వైద్యాధికారులు,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి:**
**- ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**



గాయత్రి న్యూస్: దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్య భద్రతపైనే ఆధారపడి ఉందని, ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు.జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం చీరాల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు.దేశం నుంచి పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రతి విడతలోనూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో మళ్లీ చుక్కలు వేయించడం వల్ల రోగనిరోధక శక్తి మరింత బలపడుతుందని వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు సైతం కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చీరాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని సూచించారు.ఎండ, వానలను లెక్కచేయకుండా ఇంటింటికీ వెళ్లి సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ప్రయాణాల్లో ఉన్న తల్లిదండ్రులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మొబైల్ పోలియో కేంద్రాలను వినియోగించుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సుబ్బయ్య వినతి

శ్రీ కాళహస్తి, జూన్ 27, గాయత్రి న్యూస్: రిపోర్టర్ : మునిరత్నం



తిరుపతి జిల్లాలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు మాసారపు సుబ్బయ్య తిరుపతి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోని గిరిజనులకు ఉన్నత విద్య, వైద్యం అందించడంతో పాటు గిరిజన గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గిరిజన కాలనీలో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు సుబ్బయ్య వివరించారు.

# ప్రజల కంటి ఆరోగ్యానికి అండగా ఎంఎన్ఆర్ ఫౌండేషన్

**- కుదపలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**

గాయత్రి న్యూస్: ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎంఎన్ఆర్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కంటి చూపు ప్రతి మనిషికి దేవుడిచ్చిన అమూల్యమైన వరమని, చిన్న నిర్లక్ష్యం కూడా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకుని కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.శిబిరంలో నిపుణులైన వైద్యులు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు. శుక్లం (క్యాటరాక్ట్) సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాలరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షురాలు గూడవల్లి లక్ష్మి, ఉయ్యూరు సుబ్బారెడ్డి, చాట్ల





చందా, పాటిబండ్ల సత్యంబాబు, బలగాని కొండలు, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు కొవ్వూరు వెంకటకృష్ణ, కొండపల్లి రాము, పిడపర్తి మోహన్‌రెడ్డి, షేక్ షఫీ, చంద్రం, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య రక్షణే పరమావధి

**- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



విజయరాయి పిహెచ్‌సిలో ఆదివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.నిండైన జీవితానికి రెండు చుక్కలు' నినాదంతో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చిన్నారుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.భావి భారత పౌరులైన చిన్నారుల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలో ప్రతి బిడ్డకూ సురక్షితమైన భవిష్యత్తును అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. “నిండైన జీవితానికి రెండే పోలియో చుక్కలు” అనే నినాదంతో దేశవ్యాప్తంగా చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు.స్థానిక కూటమి నాయకులు మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలను అందించి ఘన స్వాగతం పలికారు.పోలియో రహిత దెందులూరు మన లక్ష్యం – ఎమ్మెల్యే శ్రీ చింతమనేని: అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల, సంరక్షకుల కనీస బాధ్యత అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క బిడ్డ కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయించామన్నారు. వైద్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి పల్లెకూ ఈ సేవలను చేరవేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, ఎంపిడిఓ నాగేంద్ర, వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మల్లికార్జున్ సహా పలువురు కూటమి నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు..

# చొప్పెల్లలో సందడి చేసిన ఎడ్లపట్టు పోటీలు...

**- సుంకరవారి ఎడ్లకు ప్రథమ బహుమతి...**

గాయత్రి న్యూస్: ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర తీర్థ మహోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎడ్లపట్టు పరుగు పోటీలు ఉత్సాహంగా సాగాయి. గ్రామ వార్షిక జాతరలో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి రైతులు, ఎడ్ల యజమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు ప్రజలు కూడా పెద్దఎత్తున హాజరై సందడి చేశారు. పోటీల్లో చొప్పెల్లకు చెందిన సుంకర వెంకట సాయినాథ్ ఎడ్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాయి. తోకలంకకు చెందిన గెద్దం ప్రసాద్ ఎడ్లు ద్వితీయ బహుమతిని, సీతానగరం మండలం వంగలపూడికి చెందిన చంద్రాల శ్రీనివాస్ ఎడ్లు తృతీయ బహుమతిని సాధించాయి. విజేతలకు నగదు బహుమతులు,



జ్ఞాపికలను నిర్వాహకులు ఘనంగా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన గ్రామస్తులకు, ప్రత్యేక సహకారం అందించిన సలాది నాగేశ్వరరావు, మెర్ల గోపాలస్వామి, సఖుమల్ల రాముడు, తోరాటి లక్ష్మణరావు, సూరపురెడ్డి సత్య, తోరాటి



రాంబాబు, తోరాటి వెంకన్న, బల్ల హరికృష్ణ, సఖుమల్ల ఏసు, మద్ది సతీష్, ఆకుల రెడ్డయ్య, నాగిరెడ్డి స్వామి, సుంకర సోమేశ్వరరావు, సుంకర శ్రీరాములు, నల్ల వీర వెంకట సత్యనారాయణ, జాంపోలు వెంకట్రావులకు ఆలయ కమిటీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ఎడ్లపట్టు ప్రదర్శన కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు భద్రతా ఏర్పాట్లు చేసి సహకరించిన ఆలమూరు పోలీసు సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీకాళహస్తిలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్




నెల్లూరు జిల్లా కావలిలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను శ్రీకాళహస్తిలో నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు విజయశంకర్ రెడ్డి, చైర్మన్ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి బాలాజీ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ వెంకటస్వామి మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవసరమైన సౌకర్యాలు, పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో క్రాంతికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రోసూరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

గాయత్రి న్యూస్: క్రోసూరు మండలం లో 21 పల్స్ పోలియో బూత్ ల ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్య అధికారులు అనిల్ కుమార్, రవికుమార్, మేరీ శ్రీ కళ, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు తెలిపారు. మండలం మొత్తం రెండు మొబైల్ వాహనాల ద్వారా హై రిస్క్ ప్రాంతాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వారు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిన పిల్లలకు సోమవారం, మంగళవారం ఇంటింటి సందర్శనల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరూ ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు, ఫార్మసిస్ట్ ఫాతిమా, మగ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమ రాజ్ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు



# అమరావతిపై వైసీపీ వైఖరిని ఖండించిన టీడీపీ నేతలు

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



అమరావతిపై వైసీపీ అనుసరిస్తున్న వైఖరిని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా కొనసాగుతోందని, దానిపై రాజకీయాలు చేయడం సరికాదని పేర్కొన్నారు.జూలై 1న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శ్రీకాళహస్తి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యటన విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నాయకులు చర్చించారు.సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, అమరావతి అంశంలో వైసీపీ చేస్తున్న విమర్శలను ప్రజలు విశ్వసించడం లేదని పేర్కొన్నారు. అమరావతి రైతులు తమ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారని, వారి పోరాటానికి ప్రజల మద్దతు ఉందని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు డా. జి. దశరథాచారి, ఎం. సుబ్బయ్య, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్ రావు, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గాదిపాకుల గోపీనాథ్, క్లస్టర్ ఇన్‌చార్జి పేట బాలాజీ రెడ్డి, ఢిల్లీ బాబు, కుమార్, ఎం.ఎస్. రెడ్డి, రామ్మూర్తి, బాబునాయుడు, రాకేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

– మాసారపు సుబ్బయ్య

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్‌పేట 8వ వార్డులో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాసారపు సుబ్బయ్య సందర్శించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ, దేశం పోలియో రహితంగా గుర్తింపు పొందినప్పటికీ ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పిల్లల ఆరోగ్య రక్షణకు 'రెండు చుక్కలు' ఎంతో కీలకమని పేర్కొంటూ, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తల్లిదండ్రులందరూ సమీపంలోని పోలియో కేంద్రాలకు తమ చిన్నారులను తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# పిల్లల బంగారు భవిష్యత్తుకు పల్స్ పోలియో చుక్కలు అవసరం

– మునికృష్ణారెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్

పోలియో మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించి, పిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని 34వ వార్డు మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సుమారు 120 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు.

పోలియో చుక్కలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించి, పోలియో వైరస్ వల్ల వచ్చే పక్షవాతం, శాశ్వత అంగవైకల్యాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పవిత్రతకు భంగం

– గుడిలో "కేక్ కటింగ్ "పై ధార్మికశాఖ జిల్లా కో కన్వీనర్ ఆగ్రహం
– ఆగమశాస్త్రానికి విరుద్ధమని ప్రకటించిన వాడపల్లి లక్ష్మాణాచార్యులు

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



గోకుల తిరుమల పారిజాతగిరి ఆలయ పవిత్రతను భంగపరిచిన సినీ బృందంపై ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు ఆగ్రహించారు. జంగారెడ్డిగూడెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మండపంలో సినీ బృందం కేక్ కట్ చేయడాన్ని ఖండించారు.ధ్వజం సినిమా డైరెక్టర్ ప్రసాద్ రాజు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న అన్ని పేపర్లలోనూ షూటింగ్ సంబంధించిన వార్తను చూసి తక్షణమే స్పందిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో లక్ష్మణా చార్యులు మాట్లాడుతూ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం, భక్తుల కొంగుబంగారమైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల జరిగిన ఘటనను బీజేపీ ధార్మిక సెల్ నాయకులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని తెలిపారు. ఆలయంలో సినిమా షూటింగ్‌ల పేరుతో పవిత్రమైన స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి, ఆ వెంటనే హిందూ సంప్రదాయాలకు, ఆగమ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా ఆలయ ప్రాంగణంలో ఒక నటి పుట్టినరోజు వేడుకలు జరపడం, కేకు కట్ చేసి సంబరాలు చేసుకోవడం అత్యంత శోచనీయమన్నారు.హైందవ ధర్మ నిలయాలైన దేవాలయాలను కేవలం వినోద కేంద్రాలుగానో, లౌకిక వేడుకలకు వేదికలుగానో మార్చాలని చూడటం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని విమర్శించారు.సనాతన ధర్మం ప్రకారం, ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఆలయ ప్రాంగణంలో ఇలాంటి పాశ్చాత్య సంస్కృతి వేడుకలకు తావులేదన్నారు. దేవుని సన్నిధిలో పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని,ఈ అపచారానికి కారణమైన సినిమా దర్శకుడు ప్రసాద్ రాజు తక్షణమే ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వరస్వామి భక్తులకు, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఇలాంటి లౌకిక సంబరాలకు, కేక్ కటింగ్స్ వంటి పాశ్చాత్య సంస్కృతి చర్యలకు అనుమతించిన ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు భక్తులకు సమాధానం చెప్పాలని కోరారు.ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ దోషానికి గాను తక్షణమే శాస్త్రోక్తంగా సంప్రోక్షణ (శుద్ధి పుణ్యాహవాచనం) కార్యక్రమాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.సినిమా షూటింగుల ముసుగులో హిందూ దేవాలయాల పవిత్రతతో ఆడుకుంటే బీజేపీ ధార్మిక సెల్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖను డిమాండ్ చేశారు.

# ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ నూరుశాతం పూర్తి చేయాలి

– ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి
– ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్ఓ లు మాత్రమే పంపిణీ చేయాలి
– సర్వే లో రాజకీయ ప్రతినిధులను భాగస్వాములు చేయవద్దు
– పెదవేగిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 పై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష





గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను నూరుశాతం పంపిణీని వెంటనే పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎన్యూమరేషన్ సిబ్బందిని ఆదేశించారు. పెదవేగి మండలం పెదవేగి గ్రామంలో శనివారం బి ఎల్ ఓ లు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు 15,79,042 (96.04%) ఎన్యూమరేషన్ ఫారంలు పంపిణి చేయడం జరిగిందని వీటిలో 3 లక్షల 30 వేల 537 ( 20 %) ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ చేశామన్నారు. పెదవేగి మండలంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 95.42% మాత్రమే చేసారని, ఈరోజు సాయంత్రానికి నూరుశాతం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ జూలై-14, 2026వరకు కొనసాగుతుందని, ఈనెల 15వ తేదీ నుండి ప్రతి బూత్ లెవెల్ అధికారి , తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు అందజేసి, వారు పూర్తిచేసిన గణన ఫారాలను డిజిటైజేషన్ చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అదేసమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ఉండడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేయడం, డూప్లికేట్ పేర్లను తొలగించడం, మరియు కొత్తగా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా బిఎల్ఓ లు విధులు నిర్వర్తించాలని, ఎన్యూమరేషన్ ఫారాలను రాజకీయపార్టీల ప్రతినిధులు ఎవరికీ అప్పగించకుండా బిఎల్ఓ లే ప్రతీ ఇంటికి వెళ్లి అందించి, పూర్తిచేసిన తరవాత తిరిగి తీసుకుని, డిజిటైజేషన్ చేయాలన్నారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) -2026 కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. పెదవేగి మండలంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియలో వెనుకబడి నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయని సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు ప్రతిపాదనలు పంపాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ సిహెచ్. హేమ ప్రసాద్, ఎంపిడిఓ ఎం. నాగేంద్ర కుమార్, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత శంఖారావాన్ని జయప్రదం చేయండి

– జడ శ్రావణ్ కుమార్ పిలుపు

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఏలూరులో జరుగనున్న దళిత శంఖారావాన్ని జయప్రదం చేయండని జడ శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో జడ శ్రావణకుమార్ మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛ ఎంతో ప్రాముఖ్యమైనదని,ప్రాథమిక హక్కు లకు భంగం కలిగించవొద్దని, అన్ని ఛానల్ వారు ఒకే సారి వారి గళం విప్పుతారని తెలిపారు.

**ఆర్టికల్ 25ప్రకారం .....**

ఒక మతాన్ని పాటించే హక్కు, ఒక మతాన్ని ప్రచారం చేసే హక్కు ప్రతీ పౌరుడికి ఉందని,రెండు సంవత్సరాలనుండి ఒక రాజ్యాంగ పదవిలో ఉండి రఘురామకృష్ణంరాజు అనుచిత వాక్యలు చెయ్యడం సరి కాదని,భీమవరం లో అన్ని చర్చి లు పడగొట్టడానికి పూనుకున్నార ఆరోపించారు.జడ శ్రవణ్ కుమార్ అనే నేను ఒక లాయరుగా.రఘు రామ కృష్ణం రాజు ను సూటిగా ప్రశ్నిస్తున్నానని,కు నెలకు ఇరవై లక్షలు రూపాయలు గవర్నమెంట్ ఖర్చు పెడుతుందని,అదంతా రాష్ట్ర ప్రజల సొమ్మని గుర్తుంచుకోవాలన్నారు.రెండు చక్కల దేవుడు అని విమర్శించిన నీకు త్వరలో రాజకీయ సమాధి కట్టబోతున్నామని హెచ్చరించారు.ఆదివారం నాడు 33డిమాండ్స్ తో లక్షలాది మందితో మీటింగ్ చేస్తున్నామని,మీరు క్షమాపణలు చెప్పకపోతే ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకెళతామని,ప్రజాస్వామ్యం బ్రతకాలి జర్నలిస్ట్ లు హక్కులు కాపాడుకోవాలన్నారు.మత చిచ్చులో పెరిగిన పాకిస్తాన్ ప్రస్తుతం తినడానికి తిండి లేకుండా పోయిందని,ఆర్ ఎస్ ఎస్ ముసుగులో క్రైస్తవులు మీద దాడులు జరుగుతున్నాయని,యన్ డి ఏ కూటమిని కూడా నేను అడుగుతున్నానన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులు కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉందని,రఘు రామకృష్ణం రాజు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటే వైసీపీ పార్టీ కనీసం ఖండించలేదన్నారు.రేపు ఏలూరు లో జరిగే దళిత క్రైస్తవ సమర శంఖారావం సభకు భారీగా ప్రజలు తరలి వచ్చి సంఘీభావం తెలియజేయాలనీ కోరారు. ఈ సమావేశంలో చాగంటి సంజీవ్ ఐఆర్ఎస్, నేతల రమేష్ బాబు, మెండెం సంతోష్ కుమార్, పల్లెం ప్రసాద్, జక్కుల బెనర్జీ, గొల్ల నరేష్, పెరికే వరప్రసాద్, పర్సా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 28, గాయత్రి న్యూస్ :రిపోర్టర్ : రంజిత్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఊరందూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశం పోలియో రహితంగా గుర్తింపు పొందినప్పటికీ ప్రపంచంలోని కొన్ని దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తల్లిదండ్రులందరూ తమ 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పిల్లల ఆరోగ్య రక్షణకు 'రెండు చుక్కలు' ఎంతో అవసరమని తెలిపారు.

**GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/26/A3646 .. Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.